చేతికి అందేలా ఉన్న విద్యుత్ వైర్లు

పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - జగ్గంపేట : చేతులు కాలాక ఆకులు పట్టు కున్నట్లు ఉంది ఇక్కడ విద్యుత్ షాఖ అధికా రులు తీరు. సాక్షాత్తు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు నియోజకవర్గ పార్టీ కార్యాలయం వెనుక వీధిలో విద్యుత్ వైర్లు చేతికి అందేలా ఉన్నా వాటిని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఎమ్మెల్యే కార్యాలయం వెనుక వీధిలో రెండు స్తంభాల దూరం ఎక్కువగా ఉండటంతో వైరు క్రిందికి వేలాడుతోంది. కోళ్ళ ఫారం కాలనీగా పిలవబడే వీధులో నుండి అనేక వాహనాలు వెళుతుంటాయి. అటువంటి రోడ్డులో ఈ వైరు తగిలితే ప్రమాదం సంభవించే పరిస్థితులు ఉంటాయి. విద్యుత్ అధికారులు పట్టించుకోక పోవడంతో ఇలా వైర్లు క్రిందికి వేలాడుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి వైర్లు వేలాడకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలి

-కాకినాడ జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు నింపే సంవత్సరంగా 2024 ఉండాలని కాకినాడ జిల్లా కలెక్టర్ దా కృతికా శుక్లా ఆకాంక్షిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సరికొత్త లక్ష్యాలు, విజయాలతో ప్రజల జీవితాల్లో మార్పులు రావాలని..ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం, పరిశ్రమలు.. ఇలా అన్ని రంగాల్లోనూ కాకినాడ జిల్లా మరింత అభివృద్ధి సాధించాలని..ఈ దిశగా ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కృషిచేసేందుకు అధికార యంత్రాంగం అహర్నిశలు కృషిచేస్తుందని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధిలో కీలక మైలురాళ్లుగా నిలిచే వివిధ కార్యక్రమాలకు గత సంవత్సరం వేదికగా నిలిచిందని.. కొత్త ఆశలు, ఆశయాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ శుభవేళ మరిన్ని విజయాలకు పునాది పడాలన్నారు. ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని ప్రజలను కోరుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రజలకు కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్‌బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ జిల్లా ప్రజలందరికీ 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్స రంలో ప్రజ లందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజల జీవితా లలో ఈ నూతన సంవత్సరం వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

కోనసీమ ఫిల్మ్ అసోసియేషన్‌చే చేయూత

విశాలాంధ్ర - అమలాపురం : కోనసీమ ఫిల్మ్ అసోసియేషన్ సభ్యులు డిసెంబర్ 31 సెలబ్రేషన్స్ సరికొత్త ఆలోచనతో సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకున్నారు. గ్రూప్ సభ్యులందరూ కలిపి 25 వేల రూపాయలు కలెక్ట్ చేసుకుని రైస్ బాగ్స్, కిరాణా వస్తువులు, స్వీట్స్, వెజిటబుల్స్‌ను అమలాపురంలో గల కామాక్షి పీఠంలో కొన్ని హరి మనోవికాస కేంద్రంలో కొన్ని లూయి అంధుల పాఠశాలనందు కొన్ని కోనసీమ ఫిలిమ్ అసోసియేషన్ అధ్యక్షుడు గనిశెట్టి రమణ లాల్ ఆధ్వర్యంలో అధ్యక్షులు మా మెంబెర్, నటులు గుర్రం రామకృష్ణ, వీరభద్ర రావు, వేమూరి రాజశేఖర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు. ఎరుబండి చంటి, నామన దుర్గారావు, డాన్స్ మాస్టర్ నరేంద్ర, గొల్ల కోటి హరి, జూనియర్స్ దుర్గారావు, మట్టపర్తి శీను, సుదర్శన్, ఐడియా మూర్తి, దడల త్రిమూర్తి, శ్రీనివాస్ సూర్య, అయ్యల నాగ శ్రీనివాస్, చిన్న దుర్గారావు కృష్ణమోహన్, దాస్, మురళి పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుంచి సహకారం అందించిన తోట శ్రీను, ఫైట్ మాస్టర్ డ్రాగన్ ప్రకాష్, అమలాపురం నాగు, మేడిది నాగేంద్ర, కుడుపూడి శ్రీనివాసరావు, రకుల్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యా సేవే ప్రధాన ఆశయం

- బ్రెయిన్ ఫీడ్ అవార్డు గ్రహీత డీవీఎస్ సన్మాన సభలో అపుస్మా నాయకులు

విశాలాంధ్ర - మామిడికుదురు : విద్యా సేవే ప్రధాన ఆశయంగా విద్యా సంస్థ ఏర్పాటు చేసి ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసిన దీప్తి విద్యా సంస్థల అధినేత ధూళిపూడి వీర వెంకట సత్య నారాయణ అందరికి ఆదర్శమని అపుస్మా నాయకులు కొనియాడారు. ఇటీవల జాతీయ స్థాయిలో బ్రెయిన్ ఫీడ్ అవార్డు అందుకున్న డీవీఎస్‌కు ఆదివారం మామిడికుదురు దీప్తి విద్యా సంస్థల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సన్మాన సభకు అపుస్మా రాజోలు డివిజన్ అధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు ఆర్ గోపినాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌వి రమణారావు, జిల్లా నాయకులు టీఎస్ఆర్ నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలిత రాజోలు డివిజన్ ప్రయివేట్ అన్ అయిడెడ్ పాఠశాలల యాజమాన్యాల సంఘం సమావేశం జరిగింది. అనంతరం దీప్తి విద్యా సంస్థ అనుబంధ విద్యాలయాల సిబ్బంది ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో డివివి సత్యనారాయణ, భ్రమరాంభ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన సభలో దీప్తి డిగ్రీ, జూనియర్, ఒకేషనల్, బీఈడీ కళాశాలల, పాఠశాలల, దూర విద్యా కేంద్రం, సాయి దీప్తి జూనియర్, పాఠశాలలకు చెందిన అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని అవార్డు గ్రహీత సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోకా రంగారావు, అడబాల ఈశ్వరరావు, జక్కంపూడి శివప్రసాద్, ముత్యాల సత్యనారాయణ, డి.సునోజ, యక్కలదేవర నాగన్నబాబు, గుబ్బల మౌనికదేవి తదితరులు పాల్గొన్నారు.

20వ రోజుకు అంగన్వాడీల సమ్మె



విశాలాంధ్ర - ఏలేశ్వరం : తమ న్యాయ మైన సమస్యలు పరిష్కారం కోరుతూ అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె 20వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా ఏలేశ్వరం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న దీక్షల కు విశ్రాంతి ఉద్యోగుల సంఘం సంపూర్ణ సంఘీభావం తెలిపింది. ఇందులో భాగంగా విశ్రాంతి ఉద్యోగ సంఘ నాయకులు ఎండి ఇబ్రహీం ఖాన్, మెతకాని రాంబాబు, వివిఎస్ ఆస్మాండ్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొని నినాదాలు చేశారు. అంగన్వాడీ కార్యకర్తల సెక్టార్ అధ్యక్షురాలు కాకరపల్లి సునీత, ఎస్ అమలావతి, సిహెచ్ వెంకటలక్ష్మి, జె రాణి, పి.నూకరత్నం, ఆర్ రత్నకుమారి, పి దుర్గాసూర్యకుమారి, కే.రమ్య, పి.గంగాభవాని, కే.బంగారుపాప, బి కృపావతి ఉన్నారు.

మహా కుంభాబిషేకానికి నెయ్యి సేకరణ

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని ఇర్రిపాకలో జ్యోతుల నెహ్రూ తలపెట్టిన కోటి మట్టి శివలింగాల మహా కుంభాభిషేకానికి నారా లోకేష్ యోజన ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చెప్పూరి సుబ్బారావు ఆదివారం నాటు ఆవు నెయ్యి అందించారు. ఈ కుంభాభిషేకానికి 300 కేజీలు అవసరం అవడంతో అనేకమంది స్వచ్ఛమైన నాటు ఆవు నెయ్యి అందిస్తున్నారు. అందులో భాగంగా కొత్తపేట నియోజకవర్గ ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామానికి చెందిన చెప్పూరి సుబ్బారావు స్వచ్ఛమైన ఐదు కేజీల నాటు నెయ్యి జ్యోతుల నెహ్రూ మణి దంపతులకు అందించారు.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించాలి

ఎంపీ మార్గాని భరత్ రామ్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : క్రీడలు జీవితంలో ఒక భాగం కావాలని, జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులుగా గుర్తింపు పొందాలని పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ ఆకాంక్షించారు. ఆదివారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో నిడ్వామ్ జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ మీట్ 2023-24ను ఎంపీ భరత్ ప్రారంభించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. క్రీడా జ్యోతిని వెలిగించి, గాలిలోకి బెలూన్లు వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ భరత్ మాట్లాడుతూ గతంలో క్రీడల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించినా ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి క్రీడలంటే ఎక్కువ ఆసక్తి అని, క్రీడలలో రాణిస్తున్న విద్యార్థులను అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఉద్యోగం కోసం కాకుండా రాష్ట్రానికి, ఉన్న ఊరుకీ గుర్తింపు తెచ్చేలా ఒక లక్ష్య సాధనతో క్రీడలలో నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. ఒలంపిక్స్‌లో పతకాలను దక్కించుకోవడమే లక్ష్యంగా విద్యార్థి దశ నుంచే అథ్లెటిక్స్, క్రీడలలో రాణించాలని కోరారు. ముందు యువత ఫిట్ గా ఉండాలన్నారు. అప్పుడే యంగ్ ఇండియాగా గుర్తింపు వస్తుందని ఎంపీ భరత్ అథ్లెట్స్ ను ఉద్దేశించి స్ఫూర్తివంతమైన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజేంద్ర, శివకుమార్, పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

3న మున్సిపల్ కార్మికుల సమ్మెకు సిద్ధం కావాలి

■ మున్సిపల్, ఏఐటీయూసీ నాయకుల పిలుపు

విశాలాంధ్ర - రాజమండ్రి: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం తూర్పుగోదావరి జిల్లా సమావేశం ఆదివారము ఉదయం స్థానిక తడితోట గుడివద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సంగిరెడ్డి రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా నాయకులు తాటిపాక మధు, కుంద్రపు రాంబాబు హాజరయ్యారు. తాటిపాక మధు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ మున్సిపల్, కార్పొరేషన్, నగర పంచాయతీలలో పనిచేస్తు న్నటువంటి ఔట్సోర్సింగ్, పర్మినెంట్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికుల, స్కూల్స్ స్వీపర్లు, డ్రైవర్లు, టాయిలెట్ వర్కర్స్, పార్క్ వర్కర్ల సమస్యల పరిష్కరించాలని పారిశ్రామిక వివాదాల చట్టం 1947 సెక్షన్ 22 సబ్ సెక్షన్ 2 ప్రకారం సక్రమింపబడిన హక్కు మేరకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి, వైఎస్ఆర్టియు, టిఎన్ టియుసి స్వతంత్ర కార్మిక సంఘాలు కలిసి మున్సిపల్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి జనవరి 3 తేదీ నుండి సమ్మె ప్రారంభం చేస్తున్నవని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు ప్రధాన డిమాండ్‌గా మున్సిపల్ రంగంలో ఔట్సోర్సింగ్‌లో పనిచేయుచున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగ ఉద్యోగ, కార్మికులను, డ్రైవర్లను, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులను, పార్కు వర్కర్లల, స్కూల్స్ పేపర్లను, టాయిలెట్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేసేంతవరకు ధరల అనుగుణంగా కనీస వేతనాలు 26 వేల రూపాయలు మంజూరు చేయాలని, పర్మినెంట్ పాశుధ్య, ఇంజనీరింగ్ కార్మికుల జీపిఎఫ్ ఖాతాలు సాంకేతిక సమస్యలు అంటూ ప్రభుత్వం వాయిదా వేయకుండా సత్వారమే పరిష్కరిం ఓచాలని వారు అన్నారు. ఈ సమావేశములో దుర్గమ్మ అల్లం వెంకటేశులు బంగారు నాగేశ్వరావు ముత్యాలు మురళి అల్లం బాలు కాకి శారద ముత్యాలు నంద కిషోర్ తదితరుల జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డుపై పారుతున్న పంట కాలువ

- కొంత ఆయికట్టుకే సాగు నీరు

విశాలాంధ్ర - సీతానగరం : గ్రామంలో సీసీ రోడ్డుపై పారుతున్న సాగు నీరు. మండలంలో చినకొండేపూడి గ్రామ పంచాయితీ పరిధిలో గల కాపుల కళ్యాణ మండపం వద్ద గల సీసీ రోడ్డుపై పారుతున్న తొర్రిగడ్డ పంట కాలువ. దీనితో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్ళ వారు ఇబ్బందులకు గురి కావడంతో పాటు ఆ రోడ్డులో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. దీనితో చుట్టూ పక్కల పిల్లలు ఆ కాలువలో దిగి ప్రమాదకరంగా ఆటపాటలు సాగిస్తున్నారు. ఇది ఇలాగా ఉండగా రఘుదేవపురం, రాపాక, నల్గొండ, ముగ్గుళ్ల గ్రామ పంచాయితీ పరిధిలో గల అయిక్కటుకు వెళ్లవలసిన సాగు నీటి ఉప కాలువ పై రాపాక, ముగ్గుళ్ళ గోదావరి మాత విగ్రహం వద్ద ప్రధాన రహదారి రోడ్డు పనుల నిమిత్తం వారాదులు నిర్మాణం మొదలు పెట్టడంతో రైతులకు అందాల్సిన ఖరీఫ్ సీజన్ సాగు నీరు ఎప్పుడూ వస్తాదో తెలియక రైతులు అకు మడులు పోసుకొని ఎదురు చూస్తున్నారు. ఈ అయికట్టులో బోర్ సదుపాయం అందుబాటులో ఉన్న రైతులు వరి నాట్లు ఇప్పటికే వేసుకున్నారు. కాలవ ఆధారిత రైతులు సాగు నీరు కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. దీనిపై సభందిత అధికారులు, నాయకులు స్పందించి రైతులకు సాగు నీరు అలాగే గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

కే.ఆర్. మాధవన్ సంతాప సభ

విశాలాంధ్ర - గోకవరం : మండలం.ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సి.పి.ఐ (ఎం.ఎల్) జనశక్తి కేంద్ర కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు, కేరళ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె.ఆర్ మాధవన్(వయస్సు 73) సంతాప సభ గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు, రైతు కూలీ సంఘం శ్రేణులు కామ్రేడ్ మాధవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, తమ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఏ.పీ.ఆర్.సి .ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ కామ్రేడ్ మాధవన్ (వయస్సు 73) డిసెంబర్ 29 ,2023 తేదీన "క్రానిక్ లివర్" వ్యాధితో మరణించాడన్నారు. ఆయన మరణం పార్టీకి, విప్లవోద్యమానికి తీరని లోటన్నారు. పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి పి. శ్రీకాంత్, గోలి ముసలయ్య, కత్తులు వెంకటేశులు, పల్లె రాజు, అంచూరి గన్నమ్మ, వడ్లపాటి వెంకటలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కనకదుర్గమ్మ తీర్థమహోత్సవం

విశాలాంధ్ర - రాజానగరం: మండలంలోని సూర్యారావు పేట, చక్రాద్వారబంధం గ్రామాల మధ్య జాతీయ రహదారిని అనుకుని వెలిసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మవారి 43వ తీర్థ మహోత్సవాన్ని ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా భక్తులు, మహిళలు ఉదయం నుంచే ఆలయానికి అధిక సంఖ్యలో చేరుకొని అమ్మ వారిని దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకున్నరు.ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి, జనసేన నియోజకవర్గ ఇన్ చార్జి బత్తుల బలరామ కృష్ణ, తదితరులు ముఖ్య అతిథిలుగా హాజరుకాగ, రాజకీయ ప్రముఖులు,పలువురు మండల అధికారులు, నాయకులు, అమ్మవారిని దర్శించుకు న్నారు.దీనిలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకట రమణ చౌదరి,జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కందుల బాబు రాయుడు,టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు వంక మల్లిఖార్జున స్వామి, నియోజకవర్గ జనసేన ఇన్ చార్జి బత్తుల బలరామ కృష్ణ,తదితర నాయకులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. తీర్థ మహోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన కోలాటం, పౌరాణిక నాటకాలు, భజనలు,శ్రీ లక్ష్మీ మ్యూజికల్ ఫుల్ బ్యాండ్ సౌండ్ సిస్టమ్స్, అగోరాల నృత్యాలు, బాణా సంచా కాల్పులు చూపరులను ఆకట్టుకున్నాయి. జాతీయ రహదారిపై ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రాజా నగరం సీఐ పి.కాశీ విశ్వనాథం నేతృత్వంలో రాజానగరం,బొమ్మూరు, రాజమహేంద్ర పురం ప్రకాష్ నగర్ పోలీసులతో గట్టి బందో బస్తు ఏర్పాటు చెయ్య డంతో పాటు ట్రాఫిక్ అంతరాయం కలగ కుండా పలు జాగ్రత్తలు చేపట్టారు. ఈస్ట్ జోన్ డీసీపీ పర్యవేక్షించారు. అమ్మవారి దర్శనానికి, తీర్థ మహోత్సవం వేడుకల్లో ఎటువంటి అవాంతరాలు లేకుండా అలయకమిటీ సభ్యులు పలు జాగ్రత్తలు తీసుకున్నారు. తీర్థమహోత్సవాలు నిర్వహిం చేందుకు ఆలయ చక్రద్వారబందం గ్రామానికి చెందిన పలువురు రూ. 6.35 లక్షలకు ఆలయ పాటను కైవసం చేసుకున్నారు. డిసెంబర్ 31 కూడా కావడంతో పోలీసులు ముందస్తు చర్యల్లో బాగంగా నిర్దేశిత సమయం కంటే ముందుగా దుకాణాలు,అరెస్టు ను నిలిపివేయడంతో రాత్రి వేళ వచ్చే భక్తులు సంఖ్య తక్కువగా రావడంతో డబ్బులు చేయలేమని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

మానవాళి రక్షణార్ధమై క్రీస్తు జననం

విశాలాంధ్ర - నల్లజర్ల : లోక మానవాళి రక్షణార్థమై పుణ్య మానవునిగా భువికే తెంచిన ఏసుక్రీస్తు జననం కొనియాడ దిగినదని క్రిస్టియన్ మైనారిటీ డెవలప్మెంట్ కౌన్సిల్ (సీఎండీసీ) పౌండర్ అండ్ ప్రెసిడెంట్ రెవరెండ్. పండు ప్రేమ్ మార్ అన్నారు. మండలంలోని సుభద్ర పాలెం గ్రామంలో శాలెం ప్రార్థన సహవాసం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు శుక్రవారం రాత్రి బ్రదర్ కె.మాణిక్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పండు ప్రేమ్ కుమార్ విశ్వాసుల నిర్దేశించి మాట్లాడుతూ క్రీస్తు యేసు బోధనలను ప్రజలు ఆచరణలో తీసుకొని ప్రేమ, త్యాగం, దయాగుణం కలిగి ఉండాలన్నారు. సీఎండీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రెవరెండ్ గుణ శామ్యూల్ మాట్లాడుతూ దాతృత్వానికి ప్రతికయే క్రిస్టమస్ అని బోధించారు. అనంతరం దాతలు కే.జే ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కె. రాబిన్ పాల్, సిస్టర్ మనెల్లి దుర్గా, బేబీ రాణి, పండు ప్రేమ్ కుమార్, గుణ శామ్యూల్, బ్రదర్ మాణిక్యం దంపతులు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన రగ్గులు చీరలు 85 మంది వృద్ధులు, వితంతువులకు దాతల చేతుల మీదుగా అందించారు. అనంతరం సండే స్కూల్ పిల్లలు అభినయ గీతాలు, క్రీస్తు పుట్టుక నాటిక ప్రదర్శించారు. పెనుమాక రాజు దంపతులు ఏర్పాటుచేసిన స్టీల్ బాక్సులను సండే స్కూల్ పిల్లలకు బహుమతులు గా అందించారు. ఈ కార్య క్రమంలో పాస్టర్ పలివెల జెకర్యా, గ్రామ పెద్దలు పాతకోకల పద్దయ్య, సంఘ పెద్దలు పెనుమాక వెంకట్రావు, వేల్పూరు శేఖర్, బాదంపూడి వెంకటేశ్వరరావు, జీవన్, 108 రాజేష్ పాల్గొన్నారు.

అంగన్వాడీ, సమగ్రశిక్షా, మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కాకినాడ, కచేరుపేట : సిఐటియు ఆధ్వర్యంలో ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం అంగన్వాడీ, సమగ్రశిక్షా ఉద్యోగుల, మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మెలను విరమింపచేయలని కోరుతూ సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి అధ్యక్షతన కచేరిపేట నందుగల జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, అంగన్వాడీ జిల్లా కార్యవర్గ సభ్యులు జ్యోతి, సమగ్రశిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షులు ఎం. చంటిబాబు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కన్వీనర్ నక్కెళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, సమగ్రశిక్ష ఉద్యోగుల జేఏసీతో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జరిపిన చర్చల్లో పార్ట్ టైం ఉద్యోగులు గంట మాత్రమే పనిచేస్తారని చెప్పిన మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 3వతేది జగన్‌కి కన పడేలా కాకినాడలో ఫ్లెక్సులు ఏర్పాటు చేసి, ఆందోళన నిర్వహించాలని ఏక గ్రీవంగా తీర్మానం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కెఎంఎంఆర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి వర్మ, కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజబాబు, 108 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రమణ, రాజబాబు, భాను, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమణి, జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి, 104 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు త్రిమూర్తులు, శ్రీకాంత్, మున్సిపల్ జిల్లా నాయకులు, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సత్తిరాజు, జిల్లా కమిటీ సభ్యులు యుఎస్ఎం రెడ్డి, యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు ఇబ్రహీం, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసూరిబాబు, విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం నాయకులు జోగా అప్పారావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నర్ల ఈశ్వరి, ఏపీ పంచాయితీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ మెడిశెట్టి వెంకటరమణ, సమగ్రశిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనాగమణి, కోశాధికారి పి రాజు, చరణ్, అంగన్వాడీ కాకినాడ నగర ప్రధాన కార్యదర్శి జ్యోతి, సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు కామేశ్వరి మద్దతుగా మాట్లాడారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

విశాలాంధ్ర - అనపర్తి : 2019 ఎన్నికల ముందు ఏవైతే హామీలు ఇచ్చామో అవన్నీ 99.5 శాతం అమలు చేశామని జగన్మోహన్‌రెడ్డి, అనుయా యులు ఆర్భాటంగా ప్రచారం చేసుకోవడం జరుగుతుందని కానీ 85 శాతం హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో నల్లమిల్లి మాట్లాడుతూ వైసిపి తరపున ఎవరైనా వస్తే బహిరంగంగా నిరూపించడానికి తెలుగుదేశం పార్టీ తరపున మేము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. నవరత్నాలు, మేనిఫెస్టోలో కలిపి 199 హామీలు జగన్మోహన్ రెడ్డి ఇవ్వడం జరిగిందని దాంట్లో 17 హామీలు పూర్తిగా అమలు చేయగా 43 హామీలు పాక్షికంగా అమలు చేశారని అంటే 55 శాతం హామీలు అమలు కాలేదని నల్లమిల్లి అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని రంగాలకు చెందిన వాళ్ళ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన చెప్పారు. ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి జగన్ అని రాబోయే ఎన్నికల్లో ఆయన బూటకపు మాటలు నమ్మవద్దని ప్రజలకు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

టీడీపీకి కోవర్టుల్లా వ్యవహరిస్తున్నారు..

విశాలాంధ్ర - తాళ్ళపూడి : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మంచి కోరి నూతనంగా అమలులోకి తీసుకువచ్చిన భూ హక్కు చట్టం 2022ను తప్పు పడుతూ, అధికార పార్టీ ద్వారా లబ్ధి పొందిన వారే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేయటాన్ని వైకాపా తాళ్ళపూడి మండల మాజీ అధ్యక్షులు, మలకపల్లి సొసైటీ అధ్యక్షులు కుంటముక్కల కేశవ్ తీవ్రంగా విమర్శించారు. మలకపల్లిలో జరిగిన న్యాయ వాదుల అవగాహన కార్యక్రమంలో మలకపల్లిలోగల వైకాపా వర్గం నాయకుల తీరును విమర్శించారు. మలకపల్లిలో న్యాయవాదులు సమావేశంలో వైకాపా ద్వారా ఏ.పి.పిగా నియ మించబడి పదవి అనుభవించిన బొబ్బా భారతి, పాల్గొటమ్, కొవ్వూరులో రామా సొసైటీ అధ్యక్ష పదవి చేపట్టిన భారతి భర్త ఇమ్మని శంకరం, వైసీపీ నాయకులుగా చెప్పుకుంటూ, అధికారి వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైకాపాగా చెప్పుకుంటున్న బర్మయ్య తదితరులు టీడీపీ వారితో పాటు లాయర్ల సమావేశంలో పాల్గొనటం చూస్తే వారు వైకాపాయా, టీడీపీ కోవర్టులా అన్న విషయం అధిష్టానం ఆలోచన చేయాలని అన్నారు.

వాసవి క్లబ్ ప్లాటినం కపుల్స్ సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : వాసవి క్లబ్ ప్లాటినం కపుల్స్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు వాసవి క్లబ్ గవర్నర్ గోకవరపు సుభాష్ అన్నారు. ఈ మేరకు ఏలేశ్వరంలో నూతన కార్యవర్గ ఎంపిక కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం నూతన కార్యవర్గం ఎంపిక చేస్తున్నామని అన్నారు. గతంలో సేవలందించిన వారికి మండల జిల్లా రాష్ట్రస్థాయి పదవులు నియామకాలు ఉంటాయని అన్నారు. పేదలకు విపత్కర పరిస్థితులలో సేవలందించడమే క్లబ్ ముఖ్య ఉద్దేశమన్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కొత్త సమీర్ ఉమా, పూర మణికంఠ సుప్రియ, కోశాధికారిగా మండ వీరేష్ జ్యోతి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ వెలంపల్లి మురళి, మామిడిపాక సతీష్ తదితరులు ఉన్నారు.

'విశాలాంధ్ర' 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - దేవరపల్లి: 'విశాలాంధ్ర' 2024 నూతన క్యాలెండర్‌ను దేవరపల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆవిష్కరించారు. పలువురు ప్రజాప్రతినిధులు స్థానిక విశాలాంధ్ర రిపోర్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వినూత్నంగా శుభాకాంక్షలు

487	494	519	524
521	522	489	492
493	488	525	518
523	520	491	490

విశాలాంధ్ర - సామర్లకోట : నూతన సంవత్సరం ప్రతి ఒక్కరూ వినూత్నంగా ఆలోచిస్తూ శుభాకాంక్షలు చెబుతుంటారు. సామర్లకోటకు చెందిన ప్రముఖ గణిత అవధాని, లెక్కల ప్రేమికుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ తన దైన శైలిలో 16 విభిన్న సంఖ్యలను ఉపయోగించి ఎటు కూడినా 2024 వచ్చేలా గణిత మేజిక్ చదరంతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆకట్టుకున్నారు. ఈ చదరంలో నిలువు వరుసలో ఏ నాలుగు సంఖ్యల మొత్తం అయినా 2024 వస్తుంది. ఏ నాలుగు అడ్డు వరుసల్లో సంఖ్యలు కూడిన 2024 వస్తుంది. నాలుగు మూలలు..,కర్ణముల వెంబడి నాలుగు సంఖ్యల మొత్తం 2024..చిన్ని చదరాల్లో వరుస నాలుగు సంఖ్యల మొత్తం 2024 వస్తుంది. ఇలా ఈ ఏడాది ఏటు చూసినా అందరికీ మంచే జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

గొల్లప్రోలు ఎస్‌ఐగా బాలాజీ

విశాలాంధ్ర - గొల్లప్రోలు : కాకినాడ జిల్లాలో గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాలాజీ ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. ఆయన సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గొల్లప్రోలు మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదక్రీడలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ వినయ్ ప్రతాప్ కాకినాడలో వీఆర్‌కు వెళ్ళారు.

నేడు స్పందన రద్దు

విశాలాంధ్ర బిరాజమహేంద్ర వరం రూరల్ : జనవరి ఒకటవ తేదీ స్పందన రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాకె.మాధవీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పందన కార్యక్రమం రద్దు చేసినందున ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని తెలియ చేశారు.

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM

EP No.706 of 2022 In AC No: 1248 of 2021

Between:

Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **B.Srinivas Reddy, Amalapuram** ...D Hr.

Vs

Vetukuri Siva Rama Raju & another ...JDrs

2nd JDr: Dandu Lakshmi Narayana Raju, S/o.Sathiraju, D.No:1-238, Eadarapalli, Amalapuram-533 201

The above named D Hr company has instituted the above EP against you, and the same stands posted to **05-01-2024** at 10.30 A M for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any,failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//by the orders of the Hon'ble court//

V.K.S. Bhaskara Sastri
Advocate, Amalapuram
81215 50987

Amalapuram
Dt.31-12-2023

తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా దేవతల శివాజీ

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షులుగా దేవతల శివాజీ ని నియమించినట్లు ఎమ్మార్పీఎస్ ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జ్ ముమ్మిడి వరకు చిన్న సుబ్బారావు మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తాడే పల్లిగూడెం, తణుకు నియోజకవర్గం శం అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అబ్బ దాసరి లాజరు మాదిగ అధ్యక్షతన జరిగింది. సందర్భంగా హాజరు, సుబ్బారావు మాట్లాడుతూ మాదిగలంతా ఐక్యంగా ఉంటూ వర్గీకరణ సాధింపే తమ ధ్యేయంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఎమ్ ఆర్ పి ఎస్ నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో తాడేపల్లిగూడెం మండలం, కొత్తూరు-2 గ్రామానికి చెందిన దేవతల శివాజీ మాదిగ ను నూతన అధ్యక్షులుగా నియమించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తీర్మానాలు :

కరువు మండలాల్లో రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. తుఫాన్ వల్ల నష్టపోయిన ఆహార పంటలకు ఎకరాకు ఏభై వేలు, ఉధ్యానవన పంటలకు డభై ఐదు వేలు, వాణిజ్య పంటలకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి. కౌలు రైతులందరికి రుణ అర్హత కార్డులు జారీ చేయాలి. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి. వ్యవసాయంలో స్మార్ట్ మీటర్లను ఉపసంహరించాలి. ఆక్వాను వ్యవసాయ రంగంగా గుర్తించి ప్రోత్సాహం అందచేయాలి. ఆక్వా రైతులకు పన్నులు ఉపసంహరించి ఉచిత విద్యుత్ అందచేయాలి. ఆక్వా రైతులకు నాణ్యమైన సీడ్, ఫీడ్ అందచేయాలి. లాండ్ టైటిలింగ్ చట్టాన్ని ఉపసంహరించాలి. రుణ ఉపసమన చట్టాన్ని సరళీకరించాలి. కౌలు రైతుల చట్టాన్ని సవరించాలి. పంటలు దెబ్బతిన్న రైతులకు రుణమాఫీ అందజేయాలి. అత్యవసర పరిస్థితుల్లో రైతులను ఆదుకోవడానికి కిసాన్ నిధిని ఏర్పాటు చేయాలి.

కొత్తదనానికి శ్రీకారం చుడదాం

చిన్నం రామకోటయ్య...

విశాలాంధ్ర చాట్రాయి: నూతన సంవత్సరంలో నూజివీడు నియోజకవర్గంలో కొత్తదనానికి శ్రీకారం చుడదామని ప్రజా సమస్యలే ఎజెండాగా పని చేద్దామని నూజివీడు మాజీ శాసన సభ్యులు చిన్నం రామకోటయ్య తెలిపారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయాలనుకుంటున్న చిన్నం రామకోటయ్య గూటికి వైసిపి టిడిపిలకు చెందిన పలువురు కార్యకర్తలు చేరారు. ఆదివారం చాట్రాయి మండలంలోని ఆరుగొలను పేట జనార్ధనవరం గ్రామలలో ప్రధాన రాజకీయ పార్టీల ద్వితీయ శ్రేణి నాయకులు రామకోటయ్య కు మద్దతు పలకగా ఆయన శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఆరుగొలనుపేట గ్రామంలో ఇద్దరు వార్డు సభ్యులు ఒక వాలంటీర్ , టిడిపి పార్టీ కార్యకర్తల కొందరు అదేవిధంగా జనార్ధనవరం గ్రామంలోనూ కూడా యువకులు రామకోటయ్య వెంట పయనిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో అనేక సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని పెత్తందారీ విధానాలను పక్కనపెట్టి ప్రజా సమస్యలే ఎజెండాగా కొత్త ధనానికి శ్రీకారం చూడదమన్నారు. ఉత్సాహపూరిత వాతావరణంలో కార్యక్రమం నిర్వహించారు.

అంగన్వాడీ డిమాండ్స్ న్యాయ సమ్మతమైనవే...

- మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య...

విశాలాంధ్ర చాట్రాయి: మీ డిమాండ్స్ న్యాయసమ్మతమే. మీ పోరాటం విజయవంతం కావాలని నేను కోరు కుంటు న్నాను అంటూ అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలియజేసిన నూజివీడు శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆదివారం మండల కేంద్రమైన చాట్రాయి గ్రామంలో 20వ రోజు సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడీల పోరాట శిబిరం వద్దకు వెళ్ళి నూజివీడు మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూమీ డిమాండ్స్ న్యాయ సమ్మతమేనని ,పట్టణాలలో ఇళ్లలో పనిచేసే పని మనుషులు కూడా కనీస వేతనాల కోసం గట్టిగా డిమాండ్ చేస్తున్నారన్నారు. మీరు పసి పిల్లలకు గర్భిణీలకు యువతులకు అనునిత్యం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. సుమారు 40 సంవత్సరాల నుంచి ఉన్న ఈ వ్యవస్థను శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మీ సమస్య వెంటనే పరిష్కారం కావాలని తాను కోరుకుంటున్నానని తెలిపారు. నేను కూడా ఉద్యోగ బాధ్యతలలో ఉన్నప్పుడు ట్రేడ్ యూనియన్‌లో నాయకత్వ బాధ్యతలు నిర్వహించానని గుర్తు చేసుకున్నారు.రూ.1200 జీతం దగ్గర్నుంచి తాను పనిచేశానన్నారు.ఆరోజులలో 650 మందికి ఉద్యోగాలు ఇప్పించానని గుర్తు చేసుకున్నారు. ఉద్యోగుల కష్టాలు తనకు తెలుసునన్నారు.

ఎఆర్‌డీజీకే స్కూలు పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర ఏలూరు: స్థానిక లక్ష్మీవారపు పేటలో ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య మున్సిపల్ హైస్కూల్లో 1991- 92 ,10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది.ఈ సందర్భంగా ఏ టు జెడ్ కార్ వరల్డ్ అధినేత వీరంకి చిరంజీవి పాల్గొని తోటి చిన్ననాటి మిత్రులతో ఆటపాటల్లో పాల్గొని అందరిని అలరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌంతిన రామకృష్ణ మనం చదువుకున్న సమయం లోనే స్కూల్ ఎస్ పి ఎల్ లీడర్ గా వ్యవహరించిన తీరు ఇప్పటికే కూడా అదే విధంగా అందర్నీ కలుపుకుంటూ స్కూలు అభివృద్ధి గురించి మన మిత్రుడు ఎల్లవేళలా ఆలోచిస్తూ ఇటువంటి కార్యక్రమాలు చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తోటి మిత్రులకు ఎవరికైనా కష్టం కలిగితే ఎప్పుడైనా నన్ను సంప్రదించవచ్చునని, మన పాఠశాలకు ఏమైనా సదుపాయాలు సమకూర్చే విషయంలో నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ చిన్ననాటి తీపి గుర్తులను ,అల్లరి చేష్టలను, ఆటపాటలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. బిజినెస్ లో తనదైన స్టైల్ లో ముందుకు వెళుతూ అందరి దీవెనలు మన్ననలు పొందుతు తోటి మిత్రులందరికి ఆదర్శ ప్రాయంగా నిలిచిన వీరంకి చిరంజీవిని దుస్సాల్వా, బొకే, పూలమాలతో స్నేహితులందరూ సత్కరించారు.ఈ సందర్భంగా మీకు , స్కూల్ కి సంబంధించి ఏ విధమైన సహాయ, సహకారాలు కావాలన్నా నా వంతు తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర , జీలుగుమిల్లి : మండల కేంద్రంలో సొసైటీ కార్యాలయం వద్ద పి రాజవరం వద్ద ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కర్రి బండి నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తక్షణం పరిష్కరించబడతాయని ఆయన అన్నారు. బిజెపి పార్టీ దేశ ప్రజల సంక్షేమానికి దేశ సమగ్రతకు కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకొస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం హెల్త్ కార్డులను గ్యాస్ బండలను మహిళలకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్. ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కాంచనమాల. పోలవరం బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ. బిజెపి మండల అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్. ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి రేపాక గోపాలరావు. వివిధ శాఖల మండల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన నన్నయ యునివర్సిటీ హ్యాండ్బాల్ పోటీలు, ఎంపికలు

విశాలాంధ్ర - పెదపూడి : క్రీడా కారులు క్రీడల ద్వారా ప్రతిభకు పదునుపెట్టి మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జి మామిడాడ గ్రామంలోని డీఆర్కెరెడ్డి కాలేజ్ ఫిజికల్ ఎడ్యేకేషన్ ప్రిన్సిపాల్ సబ్బెళ్ల శివన్నారాయణరెడ్డి తెలిపారు. జి.మామిడాడ గ్రామంలో ఈ కాలేజిలో రెండ్రోజులుగా జరుగుతున్న ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ హ్యాండ్బాల్ క్రీడాపోటీలు. ఎంపికలు ఆదివారం ముగిసాయి. ఆయన మాట్లాడుతూ గత రెండ్రోజులుగా జరిగిన ఈ పోటీలకు డీఆర్కెరెడ్డి కాలేజీ అతిథ్యం ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. యూనివర్సిటీ పరిధిలో వివిధ కాలేజిలకు చెందిన మహిళా జట్లు ఈ పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ ప్రదర్శించి యూనివర్సిటి జట్టుకు ఎంపికైయ్యారన్నారు. విజేతలైన హ్యాండ్బాల్ జట్లుకు షీల్డ్ ప్రశంస పత్రాలు అందజేశారు. యూనివర్సిటి ఇంటర్ కాలేజి అబ్జర్వర్ వర్మ మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలోని 8 కాలేజిలకు చెందిన మహిళ జట్లు టోర్నమెంట్లో పాల్గొన్నాయన్నారు. వీటిలో ప్రథమ స్థానం డీఆర్కెరెడ్డి కాలేజి ఆఫ్ ఫిజికల్ ఎడ్యూకేషన్, ద్వితీయ స్థానం సెయింట్ థెరిస్సా ఏలూరు. తృతీయ స్థానం ఎస్ఆర్జే సీపీఈ గోపన్న పాలెం, నాల్గో స్థానం ఐడియల్ కాలేజీ కాకినాడ జట్లు సాధించాయన్నారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళలను యూనివర్సిటీ జట్లుగా ఎంపిక చేశారన్నారు. వీరు త్వరలో జరిగే సౌత్ జోన్ యూనివర్సిటీ పోటీల్లో అధికవి యూనివర్సిటీ తరుపున పాల్గొంటారన్నారు. విజేత జట్లుకు డీఆర్కెరెడ్డి విద్యా సంస్థల అధినేత డీఆర్కెరెడ్డి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డు చైర్మన్ రామ్ గోపాల్, డీఎల్ఆర్ ప్రిన్సిపాల్ శ్రీనివాసారెడ్డి ఆర్గనైజర్ వెంకట్రావు, పీడీలు సూరారెడ్డి, సత్యనారాయణ, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

బడి కోసం బయలుదేరిన సుదర్శన్

విశాలాంధ్ర - రాజానగరం : చదువుకున్న తోటి విద్యార్థులను మర్చిపోతున్న ప్రస్తుత రోజుల్లో చిన్నప్పుడెప్పుడో చదువుకున్న బడి పునరుద్ధరణ కోసం పదివేల కిలోమటర్ల దూరాన్ని తన సైకిల్‌పై సవరి చేస్తున్న విద్యార్థి సైకిల్ యాత్రికుడు సుదర్శన డిటిని చూసి పలువురు నేవ్వరపోయారు. వివరాల్లోకి వెళ్తే కర్ణాటక రాష్ట్రంలోని చిత్రదుర్గ జిల్లా కి చెందిన హనుమాన్ హల్లి గ్రామానికి చెందిన సుదర్శన డిటి అనే 24 ఏళ్ల సైకిల్ యాత్రికుడు తాన చిన్నతంలో చదువు కున్న కరియమ్మనహాట్టి అనే గ్రామంలోని శ్రీ కేరియాంభి ప్రౌడ్ షల్ (హై స్కూల్)కోటి రూపాయలు వ్యయంతో పునఃనిర్మాణ అభివృద్ధి పనులు కోసం బెంగుళూరు నుండి సింగపూరు దేశానికి సుమారు పదివేల కిలోమీటర్లు దూరం సైకిల్ యాత్ర చేపట్టారు.నవంబర్ 26వ తేదీన ప్రారంభించిన యాత్ర డిసెంబర్ 31 నాటికి ఆదివారం రాజానగరం చేరుకుంది. విశాలాంధ్రతో మాట్లాడుతూ తాను చదువుకున్న స్కూల్ భవనానికి దాదాపు కోటి రూపాయలు ఖర్చు అవుతుందనీ,ఇప్పటి వరకు 66 వేలు వచ్చాయని చెప్పారు.స్కూల్ అబివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. సుదర్శన్ సంచరి పేరిట ఇన్స్టా గ్రామ్ పేరిట పూర్తి వివరాలు వున్నాయని దాతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బెంగుళూరు నుండి ప్రారంభిం చిన యాత్ర బిధర్, హైదరబాద్, విజయవాడ, రాజమహేంద్రవరం, రాజానగరం, విశాఖపట్నం, కొలకత్తా, వీరనమాం, కాంబో డియా, లావోస్, థాయి లాండ్, మలేషియా, మీదుగా సింగపూర్ చేరు కుంటున్నట్టు చెప్పారు. రోజుకు సుమారు వంద నుండి 150 కిలోమీటర్లు ప్రయాణించి, రాత్రులు తన వద్ద నున్న గుడారం నిద్రయి స్తునట్లు చెప్పారు. గతంలో రెండు సార్లు పర్యావరణ పరిరక్షణ కోసం భారతదేశ వ్యాప్తంగా పర్యటించినట్లు తెలిపారు. మార్గ మధ్యలో స్థానికులు ఆయనకు సాదర స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

మహిళల అభ్యున్నతే టీడీపీ లక్ష్యం : కొనకళ్ల

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : మహిళలకు పెద్దపీట వేస్తున్నది తెలుగుదేశం మాత్రమేనని మహిళ అభ్యున్నతే పార్టీ లక్ష్యం అని మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత అధ్యక్షతన జరిగిన మహిళా సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న నారాయణరావు మాట్లాడారు. తలసిల స్వర్ణలత మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మద్యపానం నిషేధం చేస్తానని నమ్మించి మహిళల ఓట్లు వేయించుకున్నారని అన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీలు ఆందోళనలు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- అక్కచెల్లెమ్మలంటావు - రోడ్డుమీద పడేస్తున్నావ్ నీకు న్యాయమా జగనన్న అంటు అంగన్వాడీలు ,హెల్పర్లు రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపారు. సీఎం జగన్ మోహనరెడ్డి పాదయాత్రలో అంగన్వాడీ లకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి 20 వ రోజుకు చేరుకుంది .ఇన్ని రోజులు గడుస్తున్నా నేటికి తమ సమస్యలను పట్టించుకోకుండ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించటం దారుణమని అంగన్వాడి కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు .ముఖ్యమంత్రి ,మంత్రులు ,ఎం ఎల్ ఏ లు నిర్వహించే ప్రతి సమావేశాల్లో మహిళల లను నా అక్కలు ,నా చెల్లెళ్లు ,నా తల్లులు అని సంబోధిస్తూ మహిళల అభివృద్ధే మా ధ్యేయమని చెబుతున్నా మీకు అంగన్వాడీలు మహిళలు కాదా ? అంగన్వాడీలలో అక్కలు ,చెల్లెళ్లు ,తల్లులు కనబడటం లేదా అని ప్రశ్నించరు .మీరు ఇస్తానన్నా వాటినే మేము అడుగుతున్నాము గాని ,కొత్తగా ఏమి ఇమ్మనడం లేదన్నారు .ఇదేనా మహిళలపై మీకున్న అభిమానం, మహిళలని చుడకుండా రోడ్డుపాలు చేయడమేనా మీ ప్రధాన లక్ష్యం అని ప్రశ్నించారు. పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు ,హెల్పర్లు పాల్గోన్నారు.

అంగన్వాడి సిబ్బంది ఆందోళన

విశాలాంధ్ర-కూచిపూడి : 2023వ సంవత్సరానికి వీడ్కోలు పలికే చివరి రోజైన ఆదివారం కూడా మాకు ఈ పరిస్థితి ఏమిటంటూ అంగన్వాడీ సిబ్బంది ఆటపాటలతో నిరసన తెలియజేశారు. మహిళలందరూ ఇండ్ల వద్ద నూతనసంవత్సరమైన 2024ను స్వాగతం పలుకుతూ రంగవల్లులు వేసుకునే ఈ సమయంలో కూడా అంగన్వాడి సిబ్బంది నిరసన దీక్షలో పాల్గొని తమ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించి చర్చలు నిర్వహించి తమ డిమాండ్ల అమలుపై దృష్టి సారించాలని వారంతా కోరారు...

4న మినీ జాబ్ మేళా

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : జనవరి 4వ తేదీన జరుగు మినీ జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కృష్ణాజిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు అన్నారు. ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 4వ తేదీన ఉదయం 10 గంటలకు మచిలీపట్నం బైపాస్ రోడ్ లో గల కృష్ణవేణి ఐటిఐ నందు మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు అన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సిపాన శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ మినీ జాబ్ మేళాలో జియో టెలికాం కంపెనీలో గల వివిధ ఉద్యోగాలకు సంబంధించి ఇంటర్వ్యూ నిర్వహిస్తామని, ఈ ఉద్యోగాలకు ఇంటర్, ఐటిఐ, డిప్లమో, డిగ్రీ పూర్తి చేసిన యువకులు తమ బయోడేటా సర్టిఫికెట్స్ జిరాక్స్ మరియు ఆధార్ కార్డు కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 12 వేల నుండి 17500 వరకు వేతనం ఉంటుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగపరచుకోవాలని కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక 25వ వార్డులోని పెదఎరుకపాడులో పలు అభివృద్ధి కార్యక్రమలో భాగంగా కమ్యూనిటీ హాల్‌ను, అడపా వెంకటరమణ(బాబ్జీ) పేరుతో అయన జ్ఞాపకర్థం మున్సిపల్ పార్కును ఎంపి వల్లభనేని బాలశౌరి మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)లు ఆదివారం శంకుస్థాపన, ప్రారభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రంగ ఆర్ఇసి సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ నిధులు కోటి రూపాయలతో గుడివాడ పట్టణం 25వ వార్డు పెదఎరుకపాడులోని మున్సిపల్ స్థలంలో నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌కి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడపా బాబ్జి పేరును పెట్టాలని స్థానికులు కోరడంతో ఆయన పేరును పెట్టేల కృషి చేస్తామన్నారు. అనతరం అడపా బాబ్జీ పేరు మీద ఉన్న మున్సిపల్ పార్కును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, వైసిపి నాయకులు మండలి హనుమంతరావు, పాలేటి చంటి, దుక్కిపాటి శశిభూషణ్, రేమల్లి నీలాకాంత్, అడపా జగదీష్, తోట శివాజీ, అడబాల అప్పారావు, మున్సిపల్ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

గతం గతః భవిష్యత్తు ఊపిరి : పేర్ని నాని

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : గతాన్ని సమీక్షించుకుంటూ, వర్తమానాన్ని విశ్లేషించుకుంటూ, భవిష్యత్తును అన్వయించుకోవాలని మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని అన్నారు. మచిలీపట్నం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జీవితాన్ని గుణాత్మకంగా తీర్చిదిద్దుకోవడం ద్వారానే నూతనత్వం సంతరిస్తుందని, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నిర్దిష్ట లక్ష్యాలను రూపొందించుకొని యువత ముందుకు సాగాలన్నారు. జీవితం పట్ల సరైన దృక్పథం, సంకల్ప బలం ఉంటేనే లక్ష్యసాధనలో సఫలీకృతులు అవుతారని, నూతన సంవత్సరం ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశ ప్రజల జీవితాల్లో అన్ని రంగాల్లో గుణాత్మక ప్రగతికి బాటలు వేస్తూ ముందుకు సాగాలని, సరికొత్త ఆశలు, లక్ష్యాలతో ప్రజలు మరింత సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు కోవిడ్ జే వన్ వేరియంటుకు తగిన జాగ్రత్తలు పాటించి వేడుకలు జరుపుకోవాలని సూచించారు.

జాతీయ స్థాయిలో రాణించి దివిసీమ ఖ్యాతిని ఇమడింపచేయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : థైక్వాండో లో జాతీయ స్థాయిలో రాణించి దివిసీమ ఖ్యాతిని దేశ నలుమూలలా వ్యాపింప చేయాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం మండలి తన కార్యాలయంలో థైక్వాండా పోటీలలో స్వర్ణ పధకాలను సాధించిన విద్యార్థులను సత్కరించి మాట్లాడారు. డిసెంబర్ నెల 29,30 తేదిలలో విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి థైక్వాండో పోటీలలో చల్లపల్లి పవన్ థైక్వాండో కోచింగ్ సెంటర్ విద్యార్థులు మార్గాని తనయ్ బాలాజీ, హరిగళ్ళ కార్తీకేయ, హేమరాజు లు పతకాలు సాధించగా వారిని అభినందించి కోచ్ పవన్‌ను దుసాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ నెల 19,20,21 తేదిలలో రాజస్థాన్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు అర్హత సాధించగా జాతియ స్థాయిలో కూడా రాణించి దివిసీమ ఖ్యాతిని దేశ నలుమూలలా విస్తరింపచేయాలని మండలి కోరారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

సాంప్రదాయ విద్య అభ్యసిస్తున్న విద్యార్థులను పరిశీలించిన జిల్లా నేతలు

విశాలాంధ్ర- కూచిపూడి : కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో కొనసాగుతున్నఏకలా అభియాన్ ద్వారా విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల స్థితిగతులను ఆదివారం వి.హెచ్.పి మహిళా జిల్లా నేత పోలన సుష్మ ఆయా గ్రామస్తులతో కలిసి పరిశీలించి నివేదికలు రూపొందించుకున్నారు. ఆమె కూచిపూడి, నిడుమోలు, యద్దనపూడి, అవురుపూడి గ్రామాలలో గల ఐదు కేంద్రాలలో సాంప్రదాయ సాంస్కృతిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల స్థితిగతులను స్వయంగా పరిశీలించారు. ఆమె ఆయా కేంద్రాలలోని పిల్లలలో గల క్రమశిక్షణను, నాయకత్వ లక్షణాలను, పిల్లల ఎదుగుదలను, విద్యపై గల శ్రద్ధ, ఆటపాటల ద్వారా పెంపొందింపజేసే సాంస్కృతి సంప్రదాయాలను తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు ఆమె సంబంధితఇనస్ట్రక్టర్స్., గ్రామస్తులతో, కలిసి పరిశీలించారు. ఈ కేంద్రాలను పామర్రు, మువ్వ, పమిడిపక్కల మండలాలలో 30 కేంద్రాలలో నిర్వహించడానికి అనుమతులు లభించాయని వివరించారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-పమిడిముక్కల: కృష్ణాపురం శివారు కొత్త దళితవాడ లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యలమర్రు హెచ్ఎం ఆర్.వరుణ్ కుమార్ నోటు పుస్తకాలు వ్రాసుకోనే అట్టలు పంపిణీ చేశారు.ఆదివారం సదరు పాఠశాల లోని 25 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు ప్యాడ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడిక తో మెలగాలని ఉన్నత విద్య అభ్యసించాలని తల్లిదండ్రులు కు మంచి పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొండవీటి బాబు కొండవీటి యోబు కాటూరి ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ లారా హక్కుల సాధనకు పోరాడండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ముదిరాజులను చైతన్యపరిచి రాజకీయ హక్కుల కోసం పోరాడేందుకు ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ ప్రచార చైతన్య రథం ప్రారంబించి కళా జాతాలు నిర్వహిస్తుంది. ఈ నెల 22వ తేదిన ప్రకాశం జిల్లా ఒంగోలులో ప్రారంభమైన ప్రచార చైతన్య రథం ప్రకాశం గుంటూరు జిల్లాలు మీదుగా ఆదివారం విజయవాడ చేరుకుంది. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు వర్ల నారాయణ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి వలిబోయిన రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో చైతన్య రథం మధురానగర్ లో కొనసాగింది. ప్రజా కళాకారుడు బుల్లెట్ వెంకన్న ముదిరాజ్ ఆధ్వర్యంలో కళాకారులు ప్రజాగేయాలతో చైతన్య పరిచారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో ముదిరాజులను రాజకీయంగా చైతన్యపరుస్తామని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ ముదిరాజ్ తెలిపారు. 20 లక్షలు పైగా ఉన్న ముదిరాజులను రాజకీయ పార్టీలు గుర్తించడం లేదని అందుకే పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ముదిరాజులను బీసీ డీ, నుండి బీసీ ఏకు మార్చాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్‌లందరూ ఐక్యంగా హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వలిబోయిన రాజు ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు దుప్పల శివాజీ, ఉపాధ్యక్షుడు చింతకాయల శివాగణేష్, కోలా ఏడుకొండలు, తోకల రవి, బుస్సా రామకృష్ణ, శంకర్, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సిడి బండ్ల సందడి

విశాలాంధ్ర-పెడన: పెడన గ్రామ దేవత పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ఆదివారం అంబరాన్నాట్టింది. మహిమాన్వితురాలైన పైడమ్మ తల్లిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఉత్సవ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కొత్తపేటలోని అమ్మవారి ఆలయానికి వెళ్లే దారులన్నీ కిటకిటలాడాయి. పెక్కు సంఖ్యలో సిడిబండ్లను అంగరంగ వైభవంగా ఊరేగించాయి. డప్పు వాయిద్యాలు, మేళ తాళాలు, వీరంగ విన్యాసాలు, హుషారైన పాటలతో, సందడి సందడిగా సాగిన సిడి బండ్ల ఊరేగింపులు చూపారులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆదివారం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేసిన ఆలయ ఏవో తిక్కిశెట్టి వీర వెంకట మోహన రావు, దాసు.వాయునందన రావులు ఆలయం వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. ట్రస్ట్ బోర్డు సభ్యులు క్యూ లైన్ లను పర్యవేక్షించారు. పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆమెకు ఆలయ ఈవో, వ్యవస్థాపక ధర్మకర్త వాయు నందన రావులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు. కాగా సంబరాలు ఆదివారం ఆరవ రోజుకు చేరుకున్నాయి.

చంద్రబాబును గెలిపించుకుందాం : కుమార్‌రాజా

విశాలాంధ్ర-కూచిపూడి : అధికారంలోకి వచ్చే ఐదేళ్ళు నిండుతున్నప్పటికి రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని చెప్పుకోలే దుస్థితిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నారని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. మొవ్వ మండలం అయ్యంకిగ్రామంలో నిర్వహించిన"బాబుష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ". కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టోలోని పథకాలను గురించి వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధిని సంక్షేమాన్ని ఇంటింటికి తిరుగుతూ వివరించే కరపత్రాలను ప్రజలకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు లింగమనేని రామలింగేశ్వర రావు, వీరంకి తులసీదాసు, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, రాష్ట్ర తెలుగు యువత నాయకులు పానుగంటి సందీప్, నాయకులు రాజులపాటి మస్తాన్, రాజుల పాటి వెంకటేశ్వరరావు, పామర్తి నాగయ్య, వెంకటేశ్వరరావు, వీర్ల నరేష్, జేజి బాబు, కాకాని సుధారాణి, చలసాని దివ్య, జవ్వనపూడిసరోజిని, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు వెనిగండ్ల ఆర్థికసాయం

విశాలాంధ్ర-గుడివాడ : ఇటీవల కార్మికులు చేస్తున్న నిరసన దీక్షలకు మద్దతు తెలిపిని సమయంలో కరోనా వల్ల 3గురు పారుశుద్ధ్య కార్మికులు మరణించారని వారిని అదుకోవాలని కార్మికులు విన్నపనికి స్పందించి ఒకోక్క కుటుంబానికి రూ 5వేల చోపున్న అందజేసి మనవాతవాన్ని చాటుకున్నారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సమాపనికి సమాన వేతనం ఇవ్వాలని నిరసన దీక్షలు చేస్తున్న శిభిరం వద్ద టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము తన పార్టీ, మిత్రపక్ష పార్టీ అయిన జనసేన నాయకులతో కలసి రూ1లక్ష 50వేలు రూపాయిల నగదును అందజేశారు. జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పట్టణ,రూరల్ టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్, నాయకులు పంద్రాజు సాంబయ్య, పాల్గొన్నారు.

ఇండియాన్ లాయర్స్ అసోసియేషన్ 2024 క్యాలండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుడివాడ : ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ 2024 క్యాలెండర్‌ను న్యాయమూర్తి మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ ఆవిష్కరించారు. ఆదివారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలోని న్యాయమూర్తి బట్టు దేవానంద్ స్వగృహము అయన చేతుల మీదగా నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ బట్టు దేవానంద్ మాట్లాడుతూ న్యాయవాదులు తమ వృత్తితోపాటు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే అంశాలపై, ఉదాహరణకు విద్యా వైద్యం తదితర రంగాల్లో ఉద్యోగాలు జీవనోపాధి కల్పించే అంశాలతో కూడుకున్న అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జి.శాంతకుమార్,హైకోర్టు న్యాయవాదులు ఐఎల్ఏ రాష్ట్ర సభ్యులు గుంటి సురేష్‌బాబు, ఎన్‌టిఆర్ జిల్లా ఐఎల్ఏ అధ్యక్షులు డేవిడ్ రాజు, అసోసియేషన్ సభ్యులు అనుమల బ్రహ్మేశ్వరరావు, కంచర్ల కోటేశ్వరరావు, జాల సంజీవ్, మాణిక్యరావు, రవికుమార్, మచిలీపట్నం మైలవరం, ఉయ్యూరు, తదితరులు పాల్గొన్నారు.

నిడుమోలులో పాఠశాలను పరిశీలించిన వీహెచ్‌పీ నేతలు.

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం నిడుమోలు గ్రామంలో వి.హెచ్.పి. పర్యవేక్షణలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగే ఏకలాఅభియాన్.పాఠశాలలోని పిల్లల స్థితిగతులను పలువురు నేతలు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి పోలనసుష్మ పిల్లలలోని క్రమశిక్షణను, ఎదుగుదలను, విద్య పై గల శ్రద్ధ, ఆటపాటల ద్వారా సాంస్కృతి సంప్రదాయాలను పెంపొందించడం తదితర అంశాలను పరిశీలించారు. ఈమెతోపాటు ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు డాక్టర్.పోలనఅశోక్ కుమార్, గ్రామస్తులు కూడా పాల్గొన్నారు.